News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :54 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఆ వేల కోట్ల రూపాయల కమీషన్ పోయిందని కేటీఆర్‌కు అక్కసు



- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలను విక్రయించిందన్న టీపీసీసీ చీఫ్
- కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేళ్లు ఎందుకు పోరాడలేదని ప్రశ్న
- కోకాపేటలో వేలాది ఎకరాలను విక్రయించారని ఆగ్రహం

బిల్లీరావుతో కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల కమీషన్ ఒప్పందం చేజారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆక్రోశంతో మాట్లాడుతున్నారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వేలాది ఎకరాల భూమిని విక్రయించారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూమిని తమ అనుయాయులకు కట్టబెట్టిందని ఆయన దుయ్యబట్టారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి గత పదేళ్లలో ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములు కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుప్రీంకోర్టులో

వివరాలు 2లో..

# మిషన్ భగీరథ బొట్టు రోజు వస్తే ఒట్టు

- నీటి కోసం విలవిలలాడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు
- నీటి సమస్యపై ఎవరిని ప్రశ్నించాలో తెలియక సతమతమవుతున్న ప్రజలు
- మిషన్ భగీరథ నీరు ఒక రోజు వచ్చేవ,లేక ప్రతి రోజా వచ్చేవ అంటున్న మహిళలు





వృద్ధాప్యంలోనూ నీటి కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది గ్రామీణ ప్రాంతాల్లోని చేతిపంపులు తక్షణమే వృద్ధిలోకి తీసుకురావాలి
ధైద భూషణం స్థానికుడు



వివరాలు 2లో..



నీటి ఎద్దడిని తట్టుకోలేక కుటుంబ అవసరాలకు మరియు త్రాగునీటికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాము వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించాలి
స్థానిక మహిళా పెద్దపంగ రత్నమ్మ



### దీనిపై మిషన్ భగీరథ అధికారులను వివరణ కోరగ

మిషన్ భగీరథ నీటి ఎద్దడి పై వేములపల్లి మండల మిషన్ భగీరథ అధికారులను ప్రశ్నించగ మొన్నటి వరకు ఎన్ఎస్పి కెనాల్ నుండి మిషన్ భగీరథ కోసం నీరు తీసుకోవడం జరిగిందని ప్రస్తుతం ఎన్ఎస్పి కెనాల్ ద్వారా నీరు నిలిచిపోవడంతో కృష్ణ బేసిన్ ద్వారా నీరు తీసుకోవడం జరుగుతుందని అందువల్ల నీరు అందించడానికి ఆలస్యం అవుతుందని కొన్ని ప్రాంతాలలో మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అవడంతో వాటిని కూడా సరి చేస్తున్నామని త్వరలోనే సమస్యను పరిష్కరించి నీటిని నిర్విరాంగమంగా అందిస్తామని అన్నారు

## తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశమే లేదు

### తప్పుడు వార్తలు నమ్మొద్దన్న NGRI

తెలంగాణ రాష్ట్రానికి భూకంపం ప్రమాదం ఉన్నట్లు వస్తున్న వార్తలను కొట్టిపారేశారు NGRI ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ శశిధర్. తెలంగాణలో పెద్దపల్లి కేంద్రంగా భూకంపం వస్తుందని.. అది హైదరాబాద్ సిటీతోపాటు అమరావతి వరకు ఎఫెక్ట్ చూపిస్తుందంటూ వస్తున్న వార్తలను.. NGRI..

వివరాలు 2లో..



## ఏడాదిన్నర పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ తప్ప ఏమీ లేదు



- రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైల్లో వేశారు.. కానీ!: ధర్మపురి అర్వింద్
- తెలంగాణలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తోందని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందన్న ధర్మపురి అర్వింద్

వివరాలు 2లో..

## రజతోత్సవ సభ కోసం హైకోర్టుకు బీఆర్ఎస్... విచారణ ఈ నెల 17కు వాయిదా



- వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు అనుమతి నిరాకరణ
- సభకు అనుమతి ఇచ్చేలా ఆదేశించాలంటూ బీఆర్ఎస్ నేతల పిటిషన్
- 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు

వివరాలు 2లో..

## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు


### ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ



తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు.అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల

## ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు



- ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టీకరణ
- ఆడపిల్లల క్యారెక్టర్ గురించి చెడుగా మాట్లాడడమేంటని ఆగ్రహం

వివరాలు 2లో..

## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్...

### నెల్లూరు జైలుకు తరలింపు



- చేబ్రోలు కిరణ్ ను తరలించే సమయంలో రభస సృష్టించిన గోరంట్ల మాధవ్
- పోలీసులతో దురుసు ప్రవర్తన
- అరెస్ట్ చేసిన పోలీసులు
- మొబైల్ కోర్టులో జడ్జి ఎదుట హాజరు

వివరాలు 2లో..

మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు గుంటూరు మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మాధవ్ కు ఈ నెల 24 వరకు రిమాండ్ విధించింది. 14 రోజుల రిమాండ్ నేపథ్యంలో ఆయనను పోలీసులు

## రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన చేయాలి

- మూసీ పునరుజ్జీవంపై అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు
- బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమీక్ష
- హాజరైన ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు



:మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

వివరాలు 2లో..

## ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసినా తప్పులేదు

- వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!
- వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు
- ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలన్న షర్మిల
- ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం



వివరాలు 2లో..

## ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- చైనాపై 145 శాతం సుంకాలు విధించిన అమెరికా
- యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచిన చైనా
- ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయన్న జిన్ పింగ్



అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా కూడా

వివరాలు 2లో..

# మిషన్ భగీరథ బొట్టు రోజు వస్తే ఒట్టు

వేములపల్లి సికె న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 11

వేసవి వచ్చింది అంటే గ్రామీణ మహిళల గుండెల్లో నీటి ఏడ్దది తలుసుకుని వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తడం సహజం,అనుకున్నట్టే వేసవి వచ్చింది నీటి ఎద్దడి పెరిగింది వారి గుండెల్లో రైలు పరిగెత్తడం సహజమైంది.వివరాల్లోకెళితే నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో త్రాగు మరియు సహజ అవసరాలకు ఉపయోగించే నీటి ఎద్దడి వేసవి సమీపించిన మొదటి(ఏప్రిల్)వారంలోనే మండల ప్రజలు మంచి నీటి కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నామంటున్నారు,

కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగ తీసుకున్నటువంటి కార్యక్రమంమే రాష్టంలోని ప్రతి ఇంటికి నిరంధించే ఆలోచన మిషన్ భగీరథ కార్యక్రమం.ప్రభుత్వం మారి అన్ని సాఫీగా సాగిపోతుంది అనే తరుణంలో మిషన్ భగీరథ పథకం. ఇప్పుడున్న పరిస్థితులలో గ్రామీణ మహిళలు చర్చించుకుంటున్న చర్చే సమయానికి రాని నీరు ఎదురుచూసే మహిళలు అనే చందంగ మారింది.గత ప్రభుత్వంలో భగీరథ సాకును చూపి మండలంలోని అనేక గ్రామాలలో ఉపయోగంలో ఉన్నటువంటి చేతిపంపులను నిర్వీరం చేసారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇదే అదునుగా ప్రస్తుత ప్రభుత్వ అధికారులు గత ప్రభుత్వ లోటుపాట్లను సాకుగా చూపుతూ కృత్రిమ నీటి ఎద్దడి సృష్టిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు.గతంలో స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని బోరు నీరు అయిన సమయానికి వచ్చేదని,ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు అవసరానికి వస్తాయా అంటే అవి కూడా ఎప్పుడు వస్తాయో రావో అని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్ర,గ్రామీణ ప్రాంతాలలో చాలా వరకు ప్రభుత్వం అందించే నీరు సమయానికి రాని టైంలో స్థానిక ప్రజా ప్రతినిధులు లేక ఎవరిని ప్రశ్నించాలో తెలియని అయోమయంలో ప్రజలు సతమతం అవుతున్నామని ప్రజా ప్రతినిధులు లేక ప్రభుత్వ అధికారులు సరైన సమాధానం చెప్పక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు చేస్తున్నారు.వేములపల్లి మండల పరిధిలో నాగార్జునసాగర్ నీరు ప్రవేశిస్తున్న కానీ అత్యధిక భూభాగంలో బోర్లు పడే అవకాశం చాలా అరుదు అని కావున వందలో మూడోంతుల ప్రజలు ప్రభుత్వం అందించే నీటి మీదనే ఆధారపడి జీవిస్తున్నామని ఆ నీరు సమయానికి రాని సమయంలో ఎవరిని ప్రశ్నించాలో అర్థం కాక నిస్సహాయ స్థితిలో ఉంటున్నామని అంటున్నారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ గతంలో చేతిపంపులు విరివిగా ఉండేవని ఆ రోజులలో వేసవి సమీపించిన కానీ ఎంతో కొంత చేతి పంపుల ద్వారా నీరు వచ్చేవని కెసిఆర్ ప్రభుత్వ సమయంలో చేతి పంపులను నిర్వీర్యం చేశారని.ప్రస్తుత సమయంలో ఈ వేసవికాలం వెళ్లిపోయే వరకు అయినా కానీ సక్రమంగా మిషన్ భగీరథ నీరు అందించాలని వారి గోడును వెళ్లబోసుకున్నారు.

## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్...

# నెల్లూరు జైలుకు తరలింపు

- మొదటి పేజి తరువాయి

నెల్లూరు జైలుకు తరలించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై ఆయనను అరెస్టు చేశారు. మాధవ్‌తో పాటు మరో ఐదుగురు నిందితులకు కూడా కోర్టు రిమాండ్ విధించింది. వివరాల్లోకి వెళితే... వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలిస్తుండగా, మాధవ్ అడ్డుకోవడానికి ప్రయత్నించారు. గుంటూరులోని చుట్టుగుంట జంక్షన్ వద్ద తన కారును అడ్డుగా ఉంచి, కిరణ్‌కుమార్‌పై దాడికి యత్నించారు. ఈ ఘటనలో ఆయన పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని పోలీసులు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం, పోలీసులు మాధవ్‌ను ప్రత్యేక మొబైల్ కోర్టు జడ్జి ఎదుట హాజరుపరిచారు. మాధవ్ తరపున వాదించిన న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రిమాండ్‌ను తిరస్కరించాలని కోరారు, కానీ కోర్టు ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది. కోర్టు ఆవరణలో కూడా మాధవ్ దురుసుగా ప్రవర్తించారని సమాచారం. పోలీసులు కోర్టుకు తీసుకువచ్చిన సమయంలో ఆయన మీడియా ముందుకు వచ్చేందుకు నిరాకరించారు. ఎంపీగా పనిచేసిన నన్ను మీడియా ముందుకు తీసుకువస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

# ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు

సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబా బు ఘాటుగా హెచ్చరించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, ఇప్పుడు తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్న నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారని చంద్రబాబు వెల్లడించారు. అది కౌరవ సభ అని, గౌరవ సభగా మారాకే మళ్లీ సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వాల గురించి చెడుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారి స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందిన అన్నారు. బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా, రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటామని, లాభదాయకమైన వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. పీ-4తో సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. సంపద అనేది ఒకరికే పరిమితం కాకూడదని అభిప్రాయపడ్డారు. 10 మంది సంపన్నులు 20 మంది పేదలకు చేయూతనివ్వాలన్నదే తమ అభిమతం అని వివరించారు. ఆగిరిపల్లిలో 206 పేద కుటుంబాలను గుర్తించామని, అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇల్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనువుగాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శించారు.

## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యామైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు.

మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమా లను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధు లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు రోడ్ లోని జ్యోతిరావు పూలే విగ్రహనికి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ చేతి వృత్తుల వారికి స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలుకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఎనలేని కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శమని నాటి సమాజంలో మహిళల పాఠశాలకు వెళ్లి చదువుకొని అవకాశాలు లేని సమయంలో తన భార్య సావిత్రిబాయి పూలేతో మొట్టమొదట మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను విద్యా వికాశాలను కల్పించిన మహోన్నతమై వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కులం, మతం పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నాటి రోజుల్లో సమ సమాజ స్థాపనకు కృషి చేసి మానవులంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో నిరక్షరాస్యుత పారద్రోలి వివేకవంతులు అయినప్పుడే సమాజం అనేక రుగ్మతల నుండి బయటపడి నవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తిగా పూలే ఆదిశాగా తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. నేటి సమాజం తరం ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని చెడు రుగ్మతల నుండి బయట పడాలని కోరారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎన్నో యూనివర్సిటీలు నెలకొల్పారని స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాలకు దళితులకు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసి ఎందరోకొ చదువుకునే అవకాశాలను కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఆ వేల కోట్ల రూపాయల కమీషన్ పోయిందని కేటీఆర్‌కు అక్కసు

పోరాడి 400 ఎకరాలను సాధించిందని, లేకుంటే అవి ఐఎంజీ చేతికి వెళ్లేవని అన్నారు. కోకాపేటలో వేల ఎకరాలను రూ. 100 కోట్లకు ఎకరం చొప్పున విక్రయించలేదా అని మహేశ్ కుమార్ గౌడ్ నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను విక్రయించినప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు వస్తే రాష్ట్రంలో లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ఆయన అన్నారు.

### రజతోత్సవ సభ కోసం హైకోర్టుకు బీఆర్ఎస్...

## విచారణ ఈ నెల 17కు వాయిదా

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్‌లో కోరారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ పోలీస్ కమిషనర్, కాజీపేట ఏసీపీలను బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరపున ఈ నెల 21వ తేదీ వరకు సమయం కోరారు. అయితే, సభకు ఏర్పాట్లు చేసుకోవలసి ఉన్నందున ఈ నెల 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

### ముదురుతున్న వాణిజ్య యుద్ధం...

## అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- మొదటి పేజి తరువాయి

అదే స్థాయిలో ప్రతిస్పందిస్తూ అమెరికాపై సుంకాలను పెంచింది. యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచుతున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రయోజనాలను అమెరికా అణచివేస్తుంటే... తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. తాము కూడా చివరి వరకు పోరాడతామని తెలిపింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు. ఎవరు ఎన్ని చేసినా తాము భయపడబోమని చెప్పారు. అమెరికాను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని అన్నారు. ప్రపంచ దేశాలకు వ్యతిరేకంగా వెళితే అమెరికా ఒంటరిగా మిగులుతుందని చెప్పారు. ఈ వాణిజ్య యుద్ధంలో చివరకు ఎవరూ గెలవరని అన్నారు.

అమెరికా విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవని జిన్ పింగ్ విమర్శించారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని చెప్పారు. అమెరికా ఏకపక్ష బెదిరింపులను కలసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.

### రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు

## మూసీ ప్రక్షాళన చేయాలి

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు పనులు ఎంత వరకు వచ్చాయనే విషయాన్ని అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులపై ఆరా తీశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ఏడాదిన్నర పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ తప్ప ఏమీ లేదు

రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైల్లో వేశారని, కానీ రేవంత్ రెడ్డి కనీసం బీఆర్ఎస్ నేతలపై ఆ ప్రయత్నం కూడా చేయడం లేదని నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. హైదరాబా ద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల అంశం తప్పితే ఏమీ లేదని విమర్శించారు.రాష్ట్రంలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తోందని ధ్వజమెత్తారు. ఆర్థిక క్రమశిక్షణ లేని జీరో పరిపాలన సాగుతోందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, విద్యా భరోసా కార్డు, చేయూత, ఆరోగ్యశ్రీ, తులం బంగారం ఇలా అన్ని హామీలను విస్మరించారని అన్నారు. రోజురోజుకూ రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోతోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే ఇప్పుడు రేవంత్ రెడ్డి పక్కన ఉన్నారని ఆరోపించారు.తెలంగాణలో ప్రతిపక్షం ఫామ్ హౌస్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు. అలాంటప్పుడు ప్రతిపక్ష పదవిని ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవస్థను విధ్వంసం చేసి దోచుకు తిన్నారని ఆరోపించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ నేతలను తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వనని రేవంత్ రెడ్డి ఇటీవల అహ్మదాబాద్ లో వారి పార్టీ సమావేశంలో అన్నారని గుర్తు చేశారు. కానీ, తాజాగా మల్క కొమురయ్య, అంజిరెడ్డి కాళ్లు పెట్టేశారని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి పంపించడం తప్పితే, అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం మీద చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డిని మార్చాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చూస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు.

## తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశమే లేదు

నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తీవ్రంగా ఖండించింది. తెలుగు రాష్ట్రాల్లో రామ గుండం కేంద్రంగా భూకంపం వస్తుందనేది అవాస్తవం అని..

EPIC లాంటి సంస్థ NGRIకి అప్రోచ్ కాలేదు... అది సైంటిఫిక్ గా ప్రామాణికం కాదని వివరించారు సైంటిస్ట్ శశిధర్. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని.. ఎవరూ భయానికి లోనుకావద్దని వెల్లడించారాయన. కచ్చితంగా భూకంపం వస్తుంది అనేది ఎవరూ చెప్పలేరని.. చెప్పలేం అని.. .మన దగ్గర అలాంటి టెక్నాలజీ లేదని తేల్చిచెప్పారాయన. భూకంపాలపై శాస్త్రవేత్తలు పరిశోధన చేస్తున్నారని.. రామగుండం దగ్గర ఇప్పుడు భూకంపం సంకేతాలు ఏమి లేవని.. ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని వివరించారు సైంటిస్ట్ శశిధర్. ఏమైనా సమాచారం ఉంటే ప్రభుత్వం లేదా NGRI లేదా జాతీయ స్థాయి రీసెర్చ్ సంస్థలు వెల్లడిస్తాయని.. అప్రమత్తం చేస్తాయని.. అప్పటి వరకు ఎవరు ఏం చెప్పినా నమ్మొద్దని.. అది అంతా తప్పుడు సమాచారం అని వివరించారు సైంటిస్ట్ శశిధర్.భూకంప వార్తల్లో వాస్తవం లేదని.. ప్రజలు భయాందోళనకు గురికావద్దని సైంటిస్ట్ శశిధర్ సూచించారు.

ప్రభుత్వ సంస్థలు అధికారికంగా చెప్తే నే ప్రజలు నమ్మాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాలు జోన్ 2, జోన్ 3 లో ఉంటాయని అన్నారు. రామగుండం, గోదావరి పరివాహక ప్రాంతం జోన్ 3 గా ఉంది కానీ భూకంపం సంభవించే సైంటిఫిక్ ఎవిడెన్స్ ఏమి లేదన్నారు. తెలంగాణ ప్రాంతం ఎర్త్ ప్లేట్ బౌండరికి దూరంగా ఉండడం వల్ల భూకంపాలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. భూంకపం వచ్చే సంకేతాలు ఉంటే ప్రభుత్వం, ఆయా సంస్థలు ముందే అప్రమత్తం చేస్తాయని చెప్పారు. ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని.. ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగాNGRI ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ శశిధర్ సూచించారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా, గావ్ చలో ప్రోగ్రాం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చేలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్,రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తొందరగా సాంక్షన్ చేయాలని చెప్పారు, ఆ తరువాత గ్రామంలోని కార్యకర్తలతో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పార్టీ యొక్క కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ యొక్క పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ సంఖ్యలో స్థానాలు గెలవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం లో కన్వీనర్,కో కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ , మండల నాయకులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు, రామచంద్రం, రాధా రఘు మల్లేష్, బై రు మల్లేష్, పబ్బురమేష్, శ్రీశైలం, కృష్ణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, నరేష్ తదితర మహిళా కార్యకర్తలు , పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ యాత్ర పై సమావేశం, ఏర్పాటు కన్వినర్,మల్లారెడ్డి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్



**ఏప్రిల్ 11, (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జై బాపు జై భీమ్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో భాగంగా శుక్రవారం నాడు ముందస్తుగా మండల కాంగ్రెస్, నాయకులు కార్యకర్తల తో సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చేగుంట మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తలపెట్టిన జై భీమ్ జై బాపు జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్యక్రమాన్ని మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పార్టీ బాధ్యతలు అందరి కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలదని , కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రాజ్యాంగాన్ని అణిచివేసే విధంగా వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ, కొండి శ్రీనివాస్,ఎండి మోజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, బాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్,దుబ్బాక అసెంబ్లీ యూత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు సండ్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, సాయికుమార్ గౌడ్, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర

**నర్సింగ్ కోఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్**



**ఏప్రిల్ 11, (సి.కె న్యూస్) చేగుంట :**
రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నర్సింగ్ మండల్ కోఆర్డినేటర్ జుకంటి రాజాగౌడ్, మండలంలోని నర్సంపల్లితండా లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు.వారు మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్యం పూర్తిని కాల రాస్తున్ననారు దేశ ప్రజలకు సమాన హక్కులను సమన్యాయం కల్పించాల్సిన నాయకులు వారి ఇష్టాన్ని రాజ్యంగా రాజ్యాంగాన్ని స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి పాలకుల తీరు కట్టు,బొట్టు, తిండి, పూజ, అన్నిటిపై ఆకాంక్షలు పెడుతూ ప్రజాల హక్కులకు భంగం కనిపిస్తున్నారు ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం మన అందరిపై ఉన్నది కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను ఆశయాలను అలవరచిన మహాత్ముని స్మరించుకుందాం, జై బాబు జై భీమ్, ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వినోద్,ఓబీసీ అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్,మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ తెలికామ్ బోర్డు మెంబెర్ అంజూరి రాజేష్, మండల ఫిషర్ అధ్యక్షులు సుధాకర్, సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్ సంపత్ రెడ్డి, కుమార్, స్వామి, యాదగిరి, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,** భద్రాచలంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించు కార్యక్రమమును జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారి కార్యాలయం లో ప్రారంభించినారు. తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి రక్త హీనత పుట్టుకతో సంక్రమిస్తుందని, వారి చికిత్స కొరకు క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను బట్టి నెలకు, రెండు రెలలకు, మూడు నెలలకు ఒక్కసారి చొప్పున వారికి రక్తం ఎక్కించి వారిని కాపాడాల్సి ఉంటుందని, ప్రజలందరూ, వైద్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కలెక్టర్ తెలిపినారు. పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కొరకు 1800 వ్యాధి నిర్ధారణ కిట్స్ రూ.5లక్షల వ్యయంతో ఐటిసి పిఎస్పిడి సారపాక వారు అందించినారని, జిల్లా కలెక్టర్ వారిని అభినందించినారు. అదే విధంగా జిల్లాలో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తుల సంక్షేమం కొరకు రక్తదాన శిబిరములు నిర్వహిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపినారు. భద్రాచలం లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోఫర్సీస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ. 2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ సమకూర్చిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, పి.శ్యామ్ కిరణ్ జనరల్ మేనేజర్, డి. చెంగల్రావు కు ఐఆర్సిఎస్ భద్రాచలం ధన్యవాదాలు తెలిపినారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, జి. సంజీవరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్ట రాజ్యాంగ భద్రాచలం ఆశీలు పార్కింగ్ నిర్వాహకులు...





**రామ భక్తుల నడ్డి విరుస్తున్న ఆశీలు నిర్వాహకులు...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11,**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవాలని వచ్చే భక్తులకు ఆసీలు నిర్వహకుల చేత చేదు అనుభవం ఎదురవుతుంది. దేశ నలుమూలల నుండి రామయ్యను దర్శించుట కు వచ్చే రామ భక్తుల నుండి వాహన పార్కింగ్ ఆశీలు వసూలు చేసే నిర్వాహకులు ఇష్టాను సారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంగాను వివిధ వాహనాలు బట్టి రేట్లును కేటాయించారు. ఐదు సీట్ల కారు: 50 రూపాయలు, ఐదు సీట్ల కంటే ఎక్కువ కలిగిన కారు :100 రూపాయలు రేట్లని కేటాయించారు. కానీ ఆశీల నిర్వాహకులు ఇష్టానుసారంగా అధిక ధరలను వాహనదారుల నుండి వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన ఓ భక్తులు చిన్న కారులో రామ దర్శనానికి వచ్చారు వాస్తవానికి ఐదు సీట్ల కంటే తక్కువ ఉన్న కారు నుండి 50 రూపాయలు వసూలు చేయాలి కానీ దానికి విరుద్ధంగా 100 రూపాయలు అడిగారని అదేమిటి అని ప్రశ్నించిన వాహనదారులను వంద రూపాయలు ఇస్తేనే ముందుకు వెళ్ళండి లేకపోతే తిరిగి వచ్చిన దారిలో విను తిరిగి వెళ్ళమని పరుషంగా మాట్లాడారని భక్తులు వాపోయారు. రాష్ట్రాలు దాటి రామయ్య దర్శనం కోసం వచ్చిన మాకు ఇలా జరగటం చాలా బాధాకరంగా ఉందని భక్తులు తీవ్ర ఆవేదన చెందారు. వివిధ ప్రాంతాల నుంచి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు రామ ప్రతిష్టను ఆశీల నిర్వాహకులు భంగం భంగం కల్పిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు ఆశీలు వసూలు చేసే నిర్వాహకుల పై చర్యలు తీసుకోని మరల ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటారని భక్తులు కోరుతున్నారు.





# వరంగల్ సభకు దండుకట్టండి.

- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి.
- గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి.
- రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతాని కి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు.
మీరంతా కష్టపడి గెలిపిస్తే.. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.
పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని అభినందించిన ఎమ్మెల్యే తెల్లం.

**జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 11,** మే 5 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగే ఏషియన్ జూనియర్ ఎక్విప్డ్ పోటీలకు 66 కేజీల విభాగంలో ఎంపికైన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు వారి నివాసంలో అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మాల్టా దేశంలో మరియు సౌత్ ఆఫ్రికా దేశంలో గతంలో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు సాధించిన విధంగానే ఈసారి కూడా బంగారు పతకం సాధించి మన భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంతే కాకుండా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ రెడ్డిని, అభినందించిన కిమ్స్ సన్ మేనేజింగ్ డైరెక్టర్, గురువారెడ్డి




**ఏప్రిల్ 11, ( సి కె న్యూస్ )చేగుంట:** హైదరాబాద్ లోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ వైద్యుడు మరియు గొప్ప మానవతావాది డా.ఎ ఎ.వి.గురవారెడ్డి తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు, ఇరువురి సంభాషణలో గురవారెడ్డి తన స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని సుభాష్ రెడ్డి కొనియాడారు. డాక్టర్ గురవారెడ్డి ఆయన అనుభవాలను గురవాయణం.అనే పేరుతో గ్రంథస్థం చేసిన పుస్తకాన్ని శభాష్ రెడ్డికి ప్రేమతో గురువారెడ్డి అని ప్రశంషిస్తూ సుభాష్ రెడ్డికి బహుకరిస్తున్న దృశ్యం.

# భద్రాచలంలో జ్యోతిరావు పూలే కు ఎంపీ రవిచంద్ర నివాళి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయనకు నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి భద్రాచలం లోని రెడ్డి సత్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని శ్లాఘించారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆ రోజుల్లోనే భావించిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆయా వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో బడుగు, బలహీన వర్గాల వారందరము భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి
వేడుకలు శుక్రవారం నాడు మణుగూరు ఏరియా బౌద్ధ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా బౌద్ధ అభిమానీ సామాజిక కార్యకర్త ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ ఈ ప్రపంచం లోనే లేదా ఈ భూమి మీద మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అదేవిధంగా ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుక బడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం, సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా 150 సంవత్సరాల క్రితమే పోరాడి అనేక విజయాలు సాధించిన జ్యోతిబాపూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బౌద్ధ అభిమానులు కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు వి శంకర్, కే నాగేశ్వరరావు యు శివరామకృష్ణ, ఎం సాంబయ్య, కే శ్రీను, వై శంకర్, ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.

- **ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ 25,26 ,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని మహాసభల ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ తెలిపారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ,డిగ్రీ మరియు పీజీ కాలేజీ నందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని నిత్యం రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారికరణ తో పాటు నూతన సంస్కరణ పేరుతో విద్యారంగంలో తీసుకు వస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని వారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల కు విద్యను దూరం చేసేందుకు అధునాతన విద్యా విధానం పేరుతో నూతన విద్యా విధానం 20-20 తీసుకొచ్చిందని వారు తెలిపారు.నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,సంక్షేమ ,గురుకుల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యల పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేవలం , ఉద్యమాలు,పోరాటాలు మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని భద్రాచలంలో వరదలు వచ్చిన సందర్భంలో విద్యార్థులకు అండగా నిలిచిన సంఘం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఎస్ఎఫ్ఐ మాత్రమేనని, అలాగే కరోనా మహమ్మారి వచ్చిన సందర్భంలో కూడా ఐసోలేషన్ కేంద్రంలో సేవలు అందించామని, కరోనా బాధితులకు భోజనాల అందించి సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు అనేక అంశాలపై అవగాహన సదస్సులు మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్ట్ లు, రక్త శిబిరాలు శ్రమదానాలను, నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయ ఉద్యమ వీరుల జయంతులు , వర్ధంతులు సందర్భంగా సెమినార్లు బహుముఖ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శ్రమ సంస్కృతిలో భాగంగా కార్మికుల ,వ్యవసాయ కార్మికుల, రైతాంగ పోరాటాలను పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుందని సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని కుల నిర్మూలన కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ వాటి పరిరక్షణకై పోరాడుతుందన్నారు.రాష్ట్ర విద్యారంగా పరిరక్షణకు విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కాస్తున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు ,మేధావులు సామాజికవేత్తలు అందరు కలిసి ఈ నెలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు....
ఈ కార్యక్రమంలో గణేష్, రాజు, నవీన్, పల్లవి, నవ్య, దీప్తి, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదిన వేడుకలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**
కొత్తగూడెం ఏరియా నందు గల రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిసి %డ% ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్, అసోసియేషన్ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరైన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విచ్చేసారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... వక్తలను ప్రసంశించారు. బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కి కృతజ్ఞతలు తెలియజేసారు.
జ్యోతిరావు పూలే (1827-1890) ఒక భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కార్యకర్త. అణగారిన వర్గాల కోసం పోరాడారని మరియు కుల వివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, పూలే మహిళల విద్యను ప్రోత్సహించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించడంలో బాగా గుర్తుండిపోతారని అన్నారు.పూలే కుల వివక్ష మరియు అంటరానితనం వంటి సామాజిక దుష్టాలను నిర్మూలించడానికి కృషి చేశారని, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడారని వారికి విద్యను ప్రోత్సహించడం, మహిళల విద్యను ప్రోత్సహించారని, 1848లో పూణేలో భారతదేశంలోని మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని, సత్యశోధక్ సమాజ్ సామాజిక సమానత్వం కోసం 1873లో పూలే "సత్యశోధక్ సమాజ్" అనే సంస్థను స్థాపించారని అన్నారు. పూలే ఒక విద్యావేత్త కూడా అని అతను తన విద్య ద్వారా సామాజిక సంస్కరణల కోసం ప్రజలను చైతన్యపరిచాడని అన్నారు.
జ్యోతిరావు పూలేని సామాజిక సంస్కరణ మరియు సమానత్వానికి మార్గదర్శిగా పరిగణిస్తారని, ఆయన సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం మరియు అణగారిన వర్గాల కోసం చేసిన కృషికి ప్రజలు ఆయన్ని గౌరవిస్తారని అన్నారు.
అందరం సమానత్వం పాటిస్తూ కలిసి కట్టుగా నడుచుకుందామని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, బిసి, ఓబిసి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రెటరీ సకినాల సమ్మయ్య, ఏరియా సెక్రెటరీ వై.రవి, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ జే.గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్‌టియూసి, ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ,ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈ) ఎన్.యోహాన్, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, ఇతర అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తాసిల్దార్ జూనియర్ అసిస్టెంట్ ను సన్మానించిన, కాంగ్రెస్ నాయకులు పరంజ్యోతి



**ఏప్రిల్ 11 ( సీ కే న్యూస్) చేగుంట :**
చేగుంట తాసిల్ధార్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ విదులు నిర్వహిస్తున్న, ప్రణయ్ గ్రూప్ 1 లో స్టేట్ 17 ర్యాంక్ సాదించినందుకు శాలువాతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మండల తాహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మండల సర్వే రవీందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘం లీగల్ సెల్ అడ్వైజర్ గా టీ.రెడ్డెప్ప




**పలమనేరు ఏప్రిల్ 11 సి కె న్యూస్**
చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ గా, అడ్వకేట్ టి రెడ్డప్ప ఎన్నిక ఏకగ్రీవం...
ప్రకటించిన వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు. జె
స్థానిక అడ్వకేట్ టీ రెడ్డప్ప కార్యాలయంలో, పలమనేరు నియోజకవర్గం వాల్మీకులతో పాటు, బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ అడ్వైజర్ అడ్వకేట్ రెడ్డప్ప ను ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు పాల్గొని, అడ్వకేట్ రెడ్డప్ప ను శాలువలతో, పూల మాలతో సన్మానించారు. వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేయాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు గడదేశి వెంకటరమణ, చిత్తూరు జిల్లా యువత అధ్యక్షులు రెడ్డప్ప, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, ప్రవీణ్, పలమనేరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు దొరస్వామి, పలమనేరు నియోజకవర్గం యువత అధ్యక్షులు రమేష్, పలమనేరు నియోజకవర్గం సమన్వయకర్త చిన్న మల్లప్ప, వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ మండల, పంచాయతీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ టి రెడ్డప్ప కు శుభాకాంక్షలు తెలియజేశారు.
వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ అడ్వైజర్ అడ్వకేట్ టి రెడ్డప్ప మాట్లాడుతూ:- వాల్మీకి జాతి అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వాల్మీకులకు అందిస్తూ అందుబాటులో ఉంటానని, తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలియజేశారు.

## శ్రీ శివ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెల్లం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**భద్రాచలం మండలంలో పాత ఎల్ఐసి ఆఫీస్ నందు శ్రీ శివ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని, అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం మాట్లాడుతూ వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసిన శ్రీ శివ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలే కు నిజమైన నివాళి.

సింగరేణి భవన్ లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సభలో సీఎండీ ఎన్. బలరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ఏప్రిల్ 11,**
మహాత్మా జ్యోతిరావ్ పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ
ఎన్.బలరామ్ పేర్కొన్నారు.
హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే శ్రీ జ్యోతిరావ్ పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి పూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**సీకే న్యూస్ ఏప్రిల్ 11 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు మాట్లాడుతూ, మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు,సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి,దీటురాయి. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు.తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి,విద్యను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని చెప్పారు. బాలికల కోసం పూణే లో పాఠశాలను కూడా ప్రారంభించారు, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. విద్య విశ్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని
ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్, రీపిక మహేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, చిలుక సోమన్న, బొడ్డు జానీ, కె నాగచైతన్య, యు హర్షవర్ధన్, ఎ మని కృష్ణ, సిహెచ్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ఆశా వర్కర్ పై లైంగిక- భౌతిక దాడి..

- భద్రాచలం ఎ.ఎస్.పి కి పిర్యాదు చేసిన బాధితురాలు.
- నింధితుల వలన ప్రాణ హాని ఉందంటూ మీడియాని ఆశ్రయించిన మహిళ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అమానుష ఘటన చోటు చేసుకుంది..
సత్య నారాయణపురం పి.హెచ్. సి లో ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న గిరిజన మహిళ పై చర్ల మండల కేంద్రం లో మెడికల్ షాపు నిర్వహిస్తున్న పంధా రమేష్ లైంగిక వేధింపులు మరియు భౌతిక దాడులకు పాలపడ్డ సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది.. వేధింపులు తాళలేక రమేష్ భార్య మరియు అత్తకి బాధితురాలు పిర్యాదు చెయ్యడంతో కోపోద్రేకుడైన రమేష్ తన వారికి ఎందుకు చెప్పావు అంటూ హాస్పిటల్ లో డ్యూటీలో ఉన్న ఆశా వర్కర్ పై దుర్భాసలాడుతు భౌతిక ధాడి చెయ్యడం తీవ్ర సంచలనంగా మారింది..ఐతే భాధితులు మండల కేంద్రమైన చర్ల పి ఎస్ లో పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం భద్రాచలం ఎ ఎస్ పి కి పిర్యాదు చేయదంతో పాటు నింధితుల వలన ప్రాణ హాని ఉందంటూ భాధిత మహిళ మీడియా కి వెళ్ళడించారు..

# ఎమ్మెల్యే శ్రీహరి పై బురద జల్లుతున్న మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి.

ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్



**సీకే న్యూస్ ఏప్రిల్ 11 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతూ ఉంటే చూసి ఓర్వలేక మాట్లాడుతున్న బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, అజ్ఞానంలో ఉండి మాట్లాడకండి. ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రం ప్రసాద్ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాడు.
గుర్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇనపరాతి గుట్టల చుట్టూ ఆనుకొని ఉన్న ముప్పారం రైతులా గోడువిని ఆ రైతులకు మనోధైర్యాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున మేమున్నాం మీ వెంట అని మను నిబ్బరాన్ని నింపి 1967 సంవత్సరంలో దేవునూరు చుట్టూ ఇనుపరాతి గుట్టలను ఆనుకొని 3,750 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అడవి భూభాగం ను మాస్టర్ ప్లాన్ ప్రతిపాదిస్తూ అటవీ పై అధికారులకు పంపడం జరిగినది. ఆ అధికారులు గూగుల్లో సర్చ్ చేస్తూ ఆ భూభాగం అంతటిని అటవీ శాఖకు సంబంధించినదిగా ఉన్నట్లు సిఫారసు చేసినారు. ఇట్టి భూభాగంలో 59 ఎకరాలు నోటీసులో లేని భూభాగం ఉన్నది. 58 ఎకరాలు నోటీసులో ఉన్నవి అటవీ సర్వే అధికారులు రైతులను అడిగి గూగుల్ సర్వే చేయాలి కానీ ఆ సిఫారసు పని అలా చేయలేదు, ఇప్పుడు అట్టి భూమి 59 ఎకరాల్లో ఆ సర్వేలో పోయినటువంటి రైతులకు నష్టపరిహారము అటవీ శాఖ అధికారులు ఇవ్వకుండా 58 సంవత్సరములు వారిని ఇబ్బంది పెడుతూ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తూ రైతులను జీవించకుండా చేయడం సరికాదు ముప్పారం రైతులు వాళ్ళ తాత తండ్రుల కాలం నుండి 58 సంవత్సరములు సాగు చేసుకుంటున్నారు. ఆ సాగు చేస్తున్నటువంటి భూమికి తెలంగాణ ప్రభుత్వం 2015 సంవత్సరం నుండి రైతుబంధు ఇస్తూ ఉన్నది, పాసుబుక్కులు ఇచ్చినారు . మధ్యకాలంలో అడవి శాఖ అధికారులు మా భూముల వద్దకు వచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడుతూ ఇది మీ భూమి రైతులకు భూమిలేనే లేదు అంటూ దౌర్జన్యంగా కేసులు పెడుతూ కోర్ట్ల చుట్టూ తిప్పుతూ ఉన్నారు. ఆ బాధ భరించలేక ముప్పారం ప్రజలందరూ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి వద్దకు వెళ్లి గోడునంత వెల్లబోసుకున్నారు. ఎమ్మెల్యే శ్రీహరి వీళ్ళందర్నీ తీసుకొని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య వద్దకు తీసుకొని వెళ్లి రైతులకు జరిగిన అన్యాయాన్ని తెలియపరుస్తూ, తక్షణమే అటవీ శాఖ అధికారులను పిలిపించి ఇద్దరి మధ్య సమన్వయం చేకూరే విధంగా చేయమని తెలియపరుస్తూ పై అధికారులకు ఈ సమస్యను తెలియపరుస్తూ , ముందు ఉండి అట్టి రైతులకు భరోసా కల్పించిన మహానుభావుడు కడియం శ్రీహరి అటువంటి శ్రీహరి మీద మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఇనుపరాతి గుట్టల రైతుల గోస వినకుండా పట్టించుకోకుండా శ్రీహరి పై అవాక్కులు చవాకులు ప్రెస్ మీట్ లు పెట్టి శ్రీహరికి ఎటువంటి సంబంధం లేనటువంటి మాటలు మాట్లాడుతూ దిగజారుడు తనముతో మాట్లాడుతున్నారు తస్మాత్ జాగ్రత్త, మేము ఏది పడితే అది అంటాం అనుకుంటే మీ అంత బుద్ధిహీనులు ఎవరూ లేరు, శ్రీహరి బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరములు పార్టీకి సేవ చేసినాడు మీ పార్టీలోనే ఉన్నారు. ఆ పది సంవత్సరాల లో మీరు శ్రీహరికి ధర్మసాగరం ఇనుపరాతి గుట్టలలో 2 వేల ఎకరాల భూమి ఉన్నదని చెప్పలేదు, అప్పుడే ప్రజలందరికీ తెలిసిఉండేది కదా, మీరు ప్రభుత్వంలో లేనందువలన మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు. శ్రీహరి స్టేషన్ఘన్పూర్ అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వలేక దురుద్దేశంతో మీ కపట బుద్ధితో రాజకీయం చేస్తూ అతని విలువలకు గండి కొట్టాలని చేస్తున్నటువంటి పని, ఇది మీకు సభాబు కాదు, మీరిద్దరూ 10 సంవత్సరములు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు తమ గోరినంత విన్నవించుకుంటే సహాయం చేయకుండా, నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. భూభాదితులు ఎన్నోసార్లు తాడికొండ రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆనాడు కూడా రైతుల సమస్యను పరిష్కరించలేదు, ఆ రైతులే ఇప్పుడు బాధపడుతూ వాళ్ళ గోడునంత ఎమ్మెల్యే శ్రీహరికి విన్నవించుకుంటే వీరికి ఒక పరిష్కారం మార్గం చేయాలని సదుద్దేశంతో తను ముందు నడుస్తూ రైతులకు ఒక బాట చూపెడుతున్నారు . అలా నడిచే శ్రీహరి కొంకులను విరగగొట్టాలని దురుద్దేశంతో మీరు పన్నాగం చేస్తూ ఉండడం మీకు తగదు, ఎమ్మెల్యే శ్రీహరిని ఇబ్బంది పెట్టాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ శాంతిగా ఉంటున్నాము అంటే మా చేతగానితనం అని మీరు అనుకుంటున్నారు. అది మీ ఇద్దరికీ తగదు, ముందు మీరు రైతుల గురించి ,వారు పడుతున్న బాధలను చూసి సహకరించండి మేము సహకరిస్తాం. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్మీట్లో పెట్టి శ్రీహరికి ఒకసారి రెండువేల ఎకరాల భూమి ఉన్నదని ఉత్తుత మాటలు మాట్లాడి, మల్ల రైతులు మా గురించి ఏమంటారో అనే భయంతో మల్ల ఈ మాటలు వెనక్కి తీసుకొని 50 ఎకరాలు అని మొన్న తాటికొండ రాజయ్య ప్రెస్ మీట్ పెట్టిన సమయంలో మాట్లాడుతూ ఉన్నావు. ఏ సమయంలో ఏది నిజమో తెలుసుకోకుండా మాట్లాడుతున్నావ్ అది మీ విజ్ఞతకు వదిలేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నీతి, న్యాయంతో ప్రజలకు పరిపాలన అందిస్తుందని అది తెలుసుకోవాలని ఎమ్మెల్యే శ్రీహరి మీద అసత్యపు ఆరోపణలు చేయకూడదు, చేస్తే ఆ నిజాలు మీ దగ్గర ఉంటే ఏదో ఒక రోజు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగాం ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ప్రజల మధ్యలోనికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టండి. శ్రీహరిని పిలవండి. ప్రజల మధ్య రైతుల మధ్య ఎవరు దొంగ ఎవరు అబద్ధం మాటలు మాట్లాడుతున్నారు ఎవరు మోసం చేస్తున్నారు. తెలిసిపోతుంది. ఇతరుల మీద దిమ్మతి పోయడం మానుకోండి .ఇకనైనా మాట్లాడే ముందు మీ విలువ మీరు కాపాడుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు.

## కుర్నవల్లిలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలు రెండో రోజు హోరా హోరీగా కబడ్డీ పోటీలు.



**తల్లాడ (ఏప్రిల్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)** తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నామని స్వయంభు శ్రీ వెంకట చలపతి స్వామి వారి దేవస్థానం ఆలయ కమిటీ తెలిపారు. శ్రీ భవాని ఆల్మరేల్ మంగ లక్ష్మి సమేత కుర్నవల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుర్నవల్లి గ్రామంలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలను గురు, శుక్రవారం, శనివారం ఆలయ చైర్మన్ ఐలూరి శేసిరెడ్డి ప్రారంభించారు. 12న ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా శీలం చిన్న బస్వి రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ దంపతులు ముని మనవడైన శీలం బసవ ప్రహ్లాద రెడ్డి ఏర్పాటు చేయనున్నారు. శనివారం ఐదు గంటలకు సుప్రభాత సేవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు సేవకాలం నివేదిన తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలతో పాటు శ్రీ భవాని అల్మెల్ మంగ లక్ష్మి సమేతంగా శ్రీ వెంకట చలపతి స్వామి వారి తిరుణాల కార్యక్రమ మహోత్సవము నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యానార్థాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలకు ఓపెన్ టోర్నమెంట్ మ్యాట్ పై నిర్వహించబడును మొదటి బహుమతి 70116తో పాటు విన్నర్ టోపీ నీ ప్రసూన కార్డియాక్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డి బహుమతిని బహుకరిస్తారు. రెండవ బహుమతి 50116 రూపాయలు తోపాటు రన్నర్ టోపీ ఎపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బాలాజీ నగర్ నరసింహస్వామి టెంపుల్ ఖమ్మం రోడ్డు కిషోర్ కుమార్ రెడ్డి బహుమతులను అందజేస్తారు. మూడవ బహుమతి 40116 రూపాయలు శ్రీకృష్ణ ఆస్పటల్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ గొప్పనో ప్లాస్ ప్లాజా లెనిన్ నగర్ ఎస్ ఎస్ టి రోడ్డు ఖమ్మం డాక్టర్ రమేష్ కల్యాణపు అందజేస్తారు. శుక్రవారం జరిగిన కబడ్డీ పోటీలలో వైజాగ్ జట్టు పై తమిళనాడు టీం విజయ్ కేతనం ఎగరవేసింది.

## వైభవంగా కొనసాగిన అంకమ్మ తల్లి ఊరేగింపు...







### స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ యువతను ఉత్సాహపరిచిన చైర్మన్...

### పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్న యువతీ యువకులు...

**తల్లాడ ఏప్రిల్ 11, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్...**
తల్లాడ మండలానికి ఐదు కిలోమీటర్ల సమీపాన ఉన్న అన్నారుగూడెం గ్రామంలో వెలసిన గ్రామ ఇలవేల్పులు అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మ ల జాతర ఈనెల 10 నుండి 14 వ తారీకుఖు వరకు జరుగుతున్న నేపథ్యంలో మొదటి రోజు కార్యక్రమంగా అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది,ఈ ఊరేగింపు గురువారం సాయంత్రం 8 గంటల నుండి ప్రారంభమై శుక్రవారం సాయంత్రం 7 గంటలకు దేవాలయానికి చేరుకుంటాయి ఈ కార్యక్రమంలో అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్వయంగా తానే అమ్మవార్ల ఊరేగింపు ట్రాక్టర్ నడుపుతూ యువతను ఉత్సాహపరిచారు. అదేవిధంగా రెండవ రోజు శుక్రవారం కార్యక్రమంగా అమ్మవార్లను ఊయలలూపు కార్యక్రమం, అదేవిధంగా రాత్రి 9 గంటలకు జలబిందులతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి, జాతర కమిటీ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావ్ పూలే- చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి











**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాజ్యోతీ రావ్ పూలే 198వ జయంతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం)మండలం కేంద్రంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు-ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ
భారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించిన వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు,నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని కొనియాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే గారి మరణానంతరం జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్ పూలే గారి పోరాటాల గూర్చి తెలుసుకొని పూలేనే తన గురువుగా స్వీకరించాడని అన్నారు.
సమాజం లో రుగత్మలు తొలగడానికి తమ జీవితం మొత్తం దార పోసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే - చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపుతులకు భారత రత్న ఇవ్వాలని కోరడం జరిగింది.ఆ మహనీయులు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,బోడ స్వామి మాల, మామిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి, గట్టు శేఖర్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ, ఎలాగందుల విజయ్ పద్మ శాలీ, బెజ్జరబోయిన మహేష్ ముదిరాజ్, శిగ మల్లేష్ గౌడ్, వనం మధు ఎరుకల, మహమ్మద్ శానూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతవాది, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి
సందర్భంగా ,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారులి వారితో పాటు జర్నలిస్టు కిషన్ పాల్గొన్నారు

## పోలీసులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,( వెంకటేష్),ఏప్రిల్ 11,
ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు ఆఫీసర్స్, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు ఇల్లందు పాత బస్సు స్టాండ్లోని అయిత ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలు ఖమ్మం పట్టణానికి చెందిన మాక్స్ విజన్ వైద్యశాల డాక్టర్ శరత్, నరేందర్ ఆధ్వర్యంలో 80 మంది పోలీస్ వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఎవరికైతే కంటి సమస్యలు ఉన్నాయో వారిని గుర్తించి, ప్రథమ చికిత్స పరీక్షలు చేయించి, మేజర్ ప్రాబ్లం ఉన్న వారికి ఖమ్మంలో ఉన్న శరత్ మాక్స్ విజన్ డాక్టర్ ఆధ్వర్యంలో వారికి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, గుండాల సిఐ, టేకులపల్లి సబ్ డివిజన్ ఎస్సైలు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం మహిళల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే.... సిపిఎం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ .
నాయకులు మీడియాతో మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా అందరికీ సామాజిక సమానత్వం విద్య ఉండాలని తన జీవితాంతం కృషిచేసి గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మధ్యల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు

శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే గారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే అనేక అవమానాలను వివక్షతలను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశాడని గుర్తు చేశారు ముఖ్యంగా మహిళల కు విద్య అందించాలని ఉద్దేశంతో తన ఇంటి నుండి విద్యను అందించేందుకు కృషిచేసి తన భార్య సావిత్రిబాయి పూలే గారిని మొదటి ఉపాధ్యాయురాలుగా తయారుచేసి సమాజంలో మహిళలకు విద్య అందించేందుకు ప్రత్యేకమైన కృషి చేశారని 1948 సంవత్సరంలో మొదటి పాఠశాలను మహారాష్ట్రలో ప్రారంభించి అనేకమంది మహిళలకు అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించారని అదేవిధంగా సమాజంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ వితంతువులకు వివాహం చేయాలని పోరాడి అనేకమంది వితంతువులకు స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహనీయుడని ఆయన ఆశయ మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం మండల కమిటీ సభ్యులు కబిడి సురేష్ నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, కర్నాటి మత్స్యారాని, చేగురి నగేష్, బండమీది సుందరయ్య వడ్డెమాని రవి వడ్డెమాని మధు తదితరులు పాల్గొన్నారు...

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.
మీడియాతో మాట్లాడుతూ.
దళారులకు ధ్యానం అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మండలంలోని అరూరు వేములకొండ గ్రామాలలో పిఎసిఎస్. ఐకేపీ.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసామని,పాసు బుక్కు,ఆధార్ కార్డు తప్పొప్పులు ఉన్నాయి. సరిచేసి అవి కూడా రుణమాఫీ బ్యాంకు అధికారులు త్వరలోనే పూర్తి చేస్తారని తెలిపారు. రైతులను ఆదుకోవాలని దృష్టిలో ఉంచుకొని మొదట్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని సంకల్పంతో ఉన్నారని తెలిపారు.
గత ప్రభుత్వం 10 సంవత్సరాలో రైతులను పట్టించుకున్న దాఖలు లేవన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు.రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మాట ఇచ్చిన ప్రకారం ఒక్కొక్కటి అన్ని నెరవేరుస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక కృషి చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తామని రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వేములకొండలో దివిస్ లేబోలేటరీ సౌజన్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య చిట్టేటి జనార్దన్ రెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి కేశిరెడ్డి నీరజారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి. వలిగొండ పిఎసిఎస్ సురకంటి వెంకట్ రెడ్డి అరూర్ పిఎసిఎస్ చైర్మన్ చిట్టేటి వెంకటరామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ తుమ్మల శ్రీను పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి గన్నెబోయిన నరసింహ బండారు నరసింహారెడ్డి చిలకమర్రి కనకాచారి బండి రమేష్ తహసిల్దార్ పరిగి శ్రీనివాస్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్ మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య పులిపల్పుల రాములు గౌడ్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు



ఎరుపుల వెంకటేశం ఏపిఎం జానీ జక్కజంగారెడ్డి రేసు బుచ్చిరెడ్డి కొండూరు సాయి కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం."





సి కె న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కొత్త మేడిపల్లి గ్రామంలో స్థానికంగా నివసిస్తున్న ప్రజల మధ్యలో పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ – ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక కొత్త మేడేపల్లి కోయ సామాజిక ప్రజలు 180 మందికి వైద్య పరీక్షలు చేసి అందరికి ఉచితంగా మెడిసిన్ పంపిణి చేశారు.
ఈ నేపథ్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ టీం ఇంచార్జి జయరాజ్ మాట్లాడుతూ కొత్తమేడేపల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని మరియు ఈ గ్రామానికి మేము రావడానికి మూలకారణమైన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. పీటర్ నాయక్ లకావత్ మరియు వారికి అన్ని విధాలుగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సి.కే. న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా పీటర్ నాయక్ మాట్లాడుతూ అడిగిన వెంటనే వచ్చిన హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ టీం ఇంచార్జ్ జయరాజ్ కి మరియు వైద్య బృంధానికి పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ టీం ఇంచార్జ్ జయరాజ్, పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ లకావత్, సి.కే. న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్, వైద్యులు దేవసహాయం, భరత్, దుర్గశ్రీ, శ్రీధర్, మనోజ్ఞ మరియు ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియస్లు కుసుమ, ఫార్మసీ కు చెందిన స్వామి, సమూయేలు, రవి, సోలొమోను, ఎక్స్ రే టెక్నీషియన్ అబ్దుల్ సన బేగం, జాన్ లకావత్, భూక్యా లక్ష్మి, సికే. న్యూస్ స్టాఫ్ మౌనిక, సి.కే. న్యూస్ స్టాఫ్ బాలు తదితరులు పాల్గొన్నారు.






# జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్

తల్లాడ ఏప్రిల్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :
శుక్రవారం తల్లాడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జ్యోతిరావు పూలే 199 జయంతిని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ పోరు కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ
కుల వివక్షతపై వెనకబడిన వర్గాల దళిత పేద వర్గాల హక్కుల కోసం విద్యావ్యాప్తికై సంఘసంస్కర్తగా పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని వారి జయంతిని ఘనంగా నిర్వహిస్తూ పేదవర్గాలను ఐక్యం చేసి ఆ మహానుభావుడు కలలు కన్న పేద వర్గాల రాజ్యస్థాపనకు నేటి యువత ముందుకు రావాలనీ %ంష ర్ ఎష% మైనారిటీ వర్గాలకు పిలుపునిచ్చారు.
భారతదేశ చరిత్రలో ఏప్రిల్ మాసానికి ప్రత్యేక గుర్తింపు గౌరవం వచ్చిందని ఈ మాసాన్ని మహనీయుల జన్మదినల మాసంగా జరుపుకోవాలని , ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లను పురస్కరించుకొని ఆ మహనీయుల కలలు కన్నా పేద వర్గాల రాజ్య స్థాపనకు యావత్ ప్రజానీకం రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు మాదిగ గౌరవాధ్యక్షులు అద్దంకి వెంకటేశ్వరరావు మాదిగ , రవి, శ్రీకాంత్, లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, జయ రావు, కృష్ణవేని తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన తల్లాడ మండల బీజేపీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్



తల్లాడ ఏప్రిల్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
కలకోడిమ గ్రామం లోని ఉపాధి హామీ పనులను పరిశీలించి పనిచేస్తున్న కార్మికులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు ఎంపీడిఓ గారితో మాట్లాడి వెంటనే బొబ్బిరేణి కట్ట పైన జరుగుతున్న పనులు వెంటనే ఆపవలసిందిగా మరియు ఉపాధి హామీ కార్మికులకు వేరే దెగ్గర పని కల్పించాలి అని కోరారు కలకోడిమ లోని బొబ్బిరాణి కట్ట సర్వే చేసిన తరువాత అక్కడ పనులు చేయవలసిందిగా ముఖ్యంగా ఏవిదమైన అవకాశం ఉన్న పంట కాలువలు పనులు చేపించవలసిందిగా ఎంపిడిఓ గారిని మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ను గ్రామ సెక్రటరీ గారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు ఉపాధి హామీ కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ 45వ దినోత్సవ వేడుకల సందర్భంగా

మండల పార్టీ అధ్యక్షులు కాశీనాథ్ గారి ఆధ్వర్యంలో



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్
ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45వ దినోత్సవం పురస్కరించుకొని. ఆత్మకూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించడం జరిగింది అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండల కేంద్రంలో 7 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి ఒక్కొక్క అంగన్వాడి కేంద్రంలో ఐదు నుంచి ఆరుగురు పిల్లలు ఉన్నారని వివరణ ఇచ్చినారు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి వసతి , ఏఎన్ఎంల కొరత మరియు కరెంటు పోయిన తర్వాత ఇంవేటర్ సౌకర్యం లేదని వివరణ ఇచ్చినారు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం పాల్గొన్నవారు జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు లోడ్ వెంకటయ్య స్వప్నవిస్ నరసింహారావు బిజెపి నాయకులు బొజ్జ పవన్ సూర్య ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాలను మరియు వేములకొండ గ్రామంలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

మీడియాతో మాట్లాడుతూ.

దళారులకు ధ్యానం అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మండలంలోని అరూరు వేములకొండ గ్రామాలలో పిఏసిఎస్. ఐకేపీ.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసామని,పాసు బుక్కు,ఆధార్ కార్డు తప్పొప్పులు ఉన్నాయి. సరిచేసి అవి కూడా రుణమాఫీ బ్యాంకు అధికారులు త్వరలోనే పూర్తి చేస్తారని తెలిపారు. రైతులను ఆదుకోవాలని దృష్టిలో ఉంచుకొని మొదట్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని సంకల్పంతో ఉన్నారని తెలిపారు.

గత ప్రభుత్వం 10 సంవత్సరాలో రైతులను పట్టించుకున్న దాఖలు లేవన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు.రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మాట ఇచ్చిన ప్రకారం ఒక్కొక్కటి అన్ని నెరవేరుస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక కృషి చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తామని రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వేములకొండలో దివిస్ లేబోలేటరీ సౌజన్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి కేసిరెడ్డి నీరజారెడ్డి వెంకటేశ్వర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య చిట్టేటి జనార్దన్ రెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి కేశిరెడ్డి నీరజారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి. వలిగొండ మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్,మచ్చగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి,వలిగొండ మార్కెట్ కార్యదర్శి వెంకటలక్ష్మి, వలిగొండ పిఏసిఎస్ సురకంటి వెంకట్ రెడ్డి అరూర్ పిఏసిఎస్ చైర్మన్ చిట్టేటి వెంకటరామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి రేఖల ప్రభాకర్ చెరుకు శివయ్య గౌడ్ తుమ్మల శ్రీను పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి గన్నెబోయిన నరసింహ బందారు నరసింహారెడ్డి చిలకమర్రి కనకాచారి బండి రమేష్ తహసిల్దార్ పరిగి శ్రీనివాస్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్ మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య పులిపల్పుల రాములు గౌడ్





కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం ఏపిఎం జానీ జక్కజంగారెడ్డి రేసు బుచ్చిరెడ్డి కొండూరు సాయి కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో. ఘనంగా,మహిళల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బిసి సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి సమక్షంలో, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదిగిరి మీడియాతో మాట్లాడుతూ,

అందరికీ సామాజిక సమానత్వం విద్య ఉండాలని తన జీవితాంతం కృషిచేసి గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అట్టడుగు వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే అనేక అవమానాలను వివక్షతలను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశాడనిగుర్తు చేశారు, ముఖ్యంగా మహిళల కు విద్య అందించాలని ఉద్దేశంతో తన ఇంటి నుండి విద్యను అందించేందుకు కృషిచేసి తన భార్య సావిత్రిబాయి పూలే గారిని మొదటి ఉపాధ్యాయురాలుగా తయారుచేసి సమాజంలో మహిళలకు విద్య అందించేందుకు ప్రత్యేకమైన కృషి చేశారని 1948 సంవత్సరంలో మొదటి పాఠశాలను మహారాష్ట్రలో ప్రారంభించి అనేకమంది మహిళలకు అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించారని అదేవిధంగా సమాజంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ వితంతువులకు వివాహం చేయాలని పోరాడి అనేకమంది వితంతువులకు స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహనీయుడని ఆయన ఆశయ మార్గంలో ముందుకు సాగాలని మాట్లాడినారు.

వలిగొండ ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం బీసీ సంఘం నాయకులు మరియు మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి

**సంఘసంస్కర్త, సామాజికవేత్త, విద్యా ప్రదాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువులా చూసుకునే గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే.**

స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్

**సి కె న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 11** :1827 ఏప్రిల్ 11 వ తారీకు జన్మించిన జ్యోతిరావు పూలే భారతదేశానికి తొలివెలుగై విద్యను అందించిన మహనీయుడు. చదువురాని మహిళను వివాహమాడిన తర్వాత సావిత్రిబాయి పూలేను ఒక విద్యావంతురాలుగా భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయునిగా తయారు చేయడం ఆయన తన ఇంటిని మొదటగా సంస్కరించారు.

మనువాదుల కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీల మహిళలు చదువుకోవడం గొప్ప నేరముగా భావించి వారిని సమాజంలో చదువుకు దూరం చేశారు. సమాజ చైతన్యం కోసం నడుం బిగించిన జ్యోతిరావు పూలే ముందుకొచ్చి దళిత బడుగు బలహీన వర్గాలకు మహిళలకు చదువు నేర్పిన గొప్ప వ్యక్తి అని జేఏసీ నాయకులు కొనియాడారు.

గౌరవనీయులు షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై పూలమాలతో నివాళులు అర్పించారు తాను మాట్లాడుతూ..,

ఈనాడు ఈ దేశంలో ఈ మాత్రం దళిత బహుజన వర్గాల్లో చైతన్యం పొందడానికి కారకుడైన గొప్ప వ్యక్తిని అందరము ఆదర్శంగా తీసుకొని ఆయన యొక్క ఆశయాలను పూర్తి చేయాలనరు సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నవారు జేఏసీ నాయకులు చైర్మన్ ఎం జనార్ధన్, కన్వీనర్ బాలరాజు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, టి ఎల్ ఎఫ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, జేఏసీ జిల్లా కన్వీనర్ టి జి శ్రీనివాస్, రవీంద్రనాథ్ , వి రామారావు, సత్యనారాయణ గౌడ్,ఎం నరసింహులు, టెలిఫోన్



వెంకటయ్య, బాదేపల్లి సిద్ధార్థ, రాము గోర్ల, క్రాంతి కుమార్, క్యాసెట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జేఏసీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

మహాత్మ జ్యోతిరావు పూలే గారికి భారతరత్న అవార్డు ప్రకటించాలని షాద్నగర్ తాలూకా జేఏసీ డిమాండ్ చేస్తున్నది.

# మహాత్మా జ్యోతిరావు జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాళి అర్పించారు.

**కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే పోరాటం...**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**సి కె న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 11 :**జ్యోతిరావు పూలే198 జయంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపిడిఓ కార్యాలయం ముందున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాళులు అర్పించారు.పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు.అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొందూటి నరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్,నటరాజ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ప్రజా ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు ప్రతాప్ రెడ్డి (చింటూ), కానుగు అంతయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, గౌస్ జానీ, బిఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, యుగంధర్, పిల్లి శేఖర్,నందకిషోర్,యాదగిరి (చిన్న),చీపిరి రవి యాదవ్,సుధీర్,రాజశేఖర్, రాధాకృష్ణ, శీలం శ్రీకాంత్,



దుమ్ముని నవీన్,రాఘవేందర్, శేఖర్ అల్లాడ,పులిజాల నవీన్,శివ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు....

# ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న సమక్షంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 11.**
ఈనెల 21న సికింద్రాబాద్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్,ఉద్యమ కళాకారుల ఫోరం అధ్యక్షుడు మల్లంవెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కార్యదర్శి కదిరేని స్వామి, ఏక్కల దేవి శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎదురు గట్ల చిన్నయాదగిరి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి విచ్చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విచ్చేసిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆదేశాలు మేరకు భద్రాచలం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, మండల అధ్యక్షులు ఆకుల వెంకట్ ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బేతంపూడి భరత్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్ మరియు యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.

బైక్ ర్యాలీగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు.

అనంతరం యుబి రోడ్ లోని ఆర్కే షాపింగ్ మాల్ ను సందర్శించారు...

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.



**నందవరం మండలం సికె న్యూస్ :**నందవరం మండల కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న ఆవిర్భవించింది ఆ రోజు నుంచి శుక్రవారం వరకు రైతుల పక్షాన పోరాటాలు చేస్తున్నది దున్నేవానికి భూమి హక్కు కావాలని మిగులు భూములను పంచిన ఘనత రైతు సంఘానిదే అదేవిధంగా దేశంలో ఉన్న రైతులందరికీ వ్యవసాయ పంట రుణాలు ఇచ్చేందుకు ప్రైవేటు బ్యాంకులన్నీ జాతీయకరణ చేసేందుకు ఉద్యమాలు చేసింది రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం పోరాటాలు చేసింది. అదేవిధంగా సబ్సిడీ ఎరువుల కోసం నకిలీ విత్తనాలు అరికట్టడం కోసం పోరాటాలు చేస్తున్నది ప్రస్తుతం పరిస్థితులు రైతులకు అనుకూలంగా లేవు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదు వ్యవసాయం సంక్షోభం లో పడింది వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు వలస కూలీలుగా మారిపోవడం జరిగినది పొట్ట కూటికోసం పట్టణాలకు వలస పోవడం జరిగింది. భవిష్యత్తులో వ్యవసాయం కార్పొరేట్ శక్తులు చేతుల్లోకి వెళ్లి పోతుంది రాబోయే రోజుల్లో దీన్ని అధిగమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒత్తిడి తెచ్చే విధంగా రైతులను చైతన్య పరచి భవిష్యత్తు ఉద్యమాలు నిర్మిస్తామని వారు తెలిపారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించి పంట రుణాలు మాఫీ చేయాలని డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పండించిన పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని ఆరుగాలం శ్రమించే రైతుకు నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఈ డిమాండ్ల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప ముని రామలింగడు నరసింహా
లు తిమ్మప్ప నరసప్ప భీమన్న నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఫులే జీవితం, ఆయన బోధనలు అందరికీ మార్గదర్శకం.



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సికె న్యూస్ :** ఫులే జీవితం, ఆయన బోధనలు అందరికీ మార్గదర్శకం అని, సమానత్వం, న్యాయం మరియు సామాజిక సామరస్యం యొక్క విలువలను నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారని జిల్లా ఎస్ పి తెలియచేసారు. శుక్రవారం రోజు మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా, సంగారెడ్డి ఎమ్.ఎల్.ఎ క్యాంపు కార్యాలయం ప్రక్కన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ తో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపియస్ కలిసి మహాత్మా జ్యోతిరావు ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ.. జ్యోతిరావు ఫూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన న్యాయవాది అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులకు నివాళులు అర్పించడం అంటే వారి మార్గాన్ని అనుసరించడం, మెరుగైన సమాజం కోసం పనిచేయడమే అని ఎస్పీ అన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులు

**భారత దేశ గొప్ప సంఘ సంస్కర్త మహత్మ జ్యోతి రావు పులే**

**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి**



**సి.కె న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 11 :** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ....కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు.

మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని ఆయన కొనియాడారు.

సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.జీవితాంతం అసమానతలపై పోరాడిన ఆదర్శమూర్తి మహాత్మా జ్యోతిబాపులే అని ఆయన అన్నారు

మహాత్మ జ్యోతి రావు పూలే గొప్ప సామాజిక వేత్త, సంఘ సంస్కర్త అని స్త్రీ విద్య కోసం అనేక పోరాటాలు చేశారు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సైతం ఫూలే జీవితం, కృషి, బోధనలతో స్ఫూర్తి పొందారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సంస్కర్త, కవి, రచయిత, విమర్శకుడు మహాత్మా ఫూలే ఆలోచనలను, ఆచరిస్తూ, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారు అని అన్నారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం నేతలు శ్రీనివాస్ రెడ్డి, రాజ్య లక్ష్మి, విజయమ్మ,జాంగారి నర్సింహులు,దొడ్డి రవీందర్, జాంగారి రవి,రవి కుమార్ గౌడ్, అద్దెట్ల రాజు, మేకల వెంకటేష్,రాఘవేందర్, అల్లడ శేఖర్ , ఎల్లోజి, సురేష్ , ప్రసాద్,జేఏసీ నేత టీజీ శ్రీనివాస్,

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కోకో రైతుల సమస్యలు.

## చొరవ చూపిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు సికె న్యూస్ ::**ఏలూరు/ ఆగిరిపల్లి, ఏప్రిల్ 11: కోకో పంటకు సరైన గిట్టుబాటు ధర రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఏలూరు జిల్లాకు చెందిన రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కోకో గింజలను అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో జీరో పావర్టీ - పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతులు సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అనుమతించకపోవడంతో సభ వేదిక బయట నిరీక్షిస్తున్న రైతులు ఎంపీ మహేష్ కుమార్ కంటపడ్డారు. కోకో రైతుల వద్దకు వెళ్లిన ఎంపీ మహేష్ కుమార్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కోకో రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతులు నేరుగా కలిసేందుకు చొరవ చూపించారు. సమావేశం ముగించుకుని హెలిపాడ్ వద్దకు బయలుదేరిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను తన వద్దకు పిలిపించుకొని మాట్లాడారు.

రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ అంతర పంటగా కోకో సాగు చేస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో కోకో సాగు విస్తీర్ణం ఉందని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నామని, గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.1040/- వరకు ధర వచ్చిందని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.700కు పైగా ధర ఉన్నా ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆ ధర చెల్లించడం లేదని, పాత, కొత్త గింజల పేరుతో కోకో రైతులను కంపెనీలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇక్కడ కంపెనీలు సిండికేట్గా మారి కిలో కోకో గింజలకు రూ.480 నుండి రూ.550 వరకు ధర ఇస్తున్నాయని, అన్ సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240 వరకు కొనుగోలు చేస్తున్నారని, ఇంతకు ముందు లేనివిధంగా గ్రేడింగ్ విధానం తీసుకొచ్చి తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు తమ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు.

కోకో రైతుల సమస్యలను ఓపికతో విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమను ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చొరవ చూపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ పంచాయతీ రాజ్ అవార్డ్స్ 2025 కోసం మాల్ గ్రామాన్ని సందర్శించిన ఎం ఓ ఆర్ డి టీం...





**యాచారం సికె న్యూస్ :**
నేషనల్ పంచాయతీరాజ్ అవార్డు 2025 స్పెషల్ కేటగిరి కింద ఎంపిక చేయడానికి ఎం ఓ ఆర్ డి అధికారులు పంకజ్, చాంద్ రాణి సోవ్ లు శు క్రవారం మాల్ గ్రామపంచాయతీని సందర్శించారు. గ్రామపంచాయతీ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారు పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను, గతంలో చేసినటువంటి వర్మీ కంపోస్ట్ పిట్, వన నర్సరీలను , పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా గ్రామపంచాయతీ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను గ్రామపంచాయతీ పనితీరును వారు నమోదు చేసుకున్నారు ఈ విషయాన్ని పై అధికారుల కు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారిశ్రామిక వేతలను ప్రోత్సహిస్తాం .ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమల వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ ,శాఖ మంత్రి టీజీ భరత్..

**ద్వారకాతిరుమల జంగారెడ్డిగూడెం సికె న్యూస్ :**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా ,నిర్మించిన అమర్నాథ్ వినాయక కల్కి సాయి రైస్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి పరిశ్రమను ప్రారంభించారు .అనంతరం రైస్ ఇండస్ట్రీని పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు పెట్టే పారిశ్రామిక వేతలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి భరత్ అన్నారు. అమర్నాథ్ రైస్ మిల్ ప్రొప్రైటర్స్ కోన శ్రీనివాస్ బ్రదర్స్ అండ్ సన్స్ పాల్గొన్నారు ..ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ప్రజలు వ్యాపారస్తులు ఆర్యవైశ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.